


## పరలోక రాజ్యము/దేవుని రాజ్యము

**మూలవాక్యము:- మార్కు 9:1** మరియు ఆయన ఇక్కడ నిలిచియున్న వారిలో కొందరు దేవుని రాజ్యము బలముతో వచ్చుట చూచువరకు మరణము రుచి చూడరని నిశ్చయముగా మీతో చెప్పుచున్నానని నెను.

**లూకా 9:27** ఇక్కడ నిలిచియున్న వారిలో కొందరు దేవుని రాజ్యమును చూచు వరకు మరణము రుచి చూడరని నేను మీతో నిజముగా చెప్పుచున్నాననెను.

**పరలోక రాజ్యము/దేవుని రాజ్యము అనగా నేమి?**

**రోమా 14:17** దేవుని రాజ్యము భోజనమును పానమును కాదు గాని, నీతియు సమాధానమును పరిశుద్ధాత్మ యందలి ఆనందమునైయున్నది.

**పరలోక రాజ్యము/దేవుని రాజ్యము ఎప్పుడు ఎలా వస్తుంది అనే విషయాలను ధ్యానం చేద్దాం:**

**పరలోక రాజ్యము/దేవుని రాజ్యము ఎప్పుడు వచ్చును?**

**జవాబు:- ప్రత్యక్షముగా రాదు**

**లూకా 17:20** దేవుని రాజ్యమెప్పుడు వచ్చునని పరిసయ్యులు ఆయన నడిగినప్పుడు ఆయన దేవుని రాజ్యము ప్రత్యక్షముగా రాదు.

**దేవుని రాజ్యము వెంటనే అగుపడునని వారు తలంచుట:-**

**లూకా 19:11** వారు ఈ మాటలు వినుచుండగా తాను యెరుషలేమునకు సమీపమున ఉండుట వలనను, దేవుని రాజ్యము వెంటనే అగుపడునని వారు తలంచుట వలనను,

**మరి దేవుని రాజ్యము గురించి బైబిల్ ఏమి చెప్తుంది:**

**1. సమీపించియున్నది:-**

**మార్కు 1:15** కాలము సంపూర్ణమైయున్నది, దేవుని రాజ్యము సమీపించియున్నది; మారు మనస్సు పొంది సువార్త నమ్ముడని చెప్పుచు దేవుని సువార్త ప్రకటించుచు, గలిలయకు వచ్చెను.

**2. దేవుని రాజ్యము మీ మధ్యనే యున్నది:**

**లూకా 17:21** ఎందుకనగా ఇదిగో దేవుని రాజ్యము మీ మధ్యనే యున్నది గనుక, ఇదిగో యిక్కడనని అదిగో అక్కడ నని చెప్ప వీలుపడదని వారికి ఉత్తరమిచ్చెను.

**3. మీ యొద్దకు వచ్చియున్నది:**

**లూకా 11:20** అయితే నేను దేవుని వ్రేలితో దయ్యములను వెళ్లగొట్టుచున్న యెడల నిశ్చయముగా దేవుని రాజ్యము మీ యొద్దకు వచ్చియున్నది.

**మత్తయి 12:28** దేవుని ఆత్మ వలన నేను దయ్యములను వెళ్లగొట్టుచున్న యెడల నిశ్చయముగా దేవుని రాజ్యము మీ యొద్దకు వచ్చియున్నది.

మూలవాక్యములోని మర్మమేమనగా యేసు క్రీస్తు పునరుత్థానుడైన తర్వాత శిష్యులు పరిశుద్ధాత్మను పొంది సువార్త ప్రకటించుచు, దేవుని ఆత్మ వలన దయ్యములను వెళ్లగొట్టడం ఎప్పుడు ఆరంభమైనదో అప్పటి నుండి దేవునిరాజ్యమును ప్రజలు చూచినారు. దేవుని రాజ్యమును చూచు వరకు కొందరు మరణము రుచి చూడరు అని యేసయ్య ఎవరిని గూర్చి ప్రవచించారో వారు కూడా సంఘం దయ్యములను వెళ్ల గొట్టడం ఆరంభించడం చూచిన తర్వాత మరణించి ఉంటారని మనం గ్రహించాలి.

**అపో.కార్యములు** 5:16 మరియు యెరుషలేము చుట్టు నుండు పట్టణముల జనులు రోగులను అపవిత్రాత్మల చేత పీడింపబడిన వారిని మోసికొని కూడివచ్చిరి. వారందరు స్వస్థత పొందిరి.

**అపో. కార్యములు** 19:12 అతని శరీరమునకు తగిలిన చేతి గుడ్డలైనను నడికట్లయినను రోగుల యొద్దకు తెచ్చి నప్పుడు రోగములు వారిని విడిచెను, దయ్యములు కూడ వదలిపోయెను.

**ఇలాంటి దేవుని రాజ్యము లోనికి అనగా దేవుని పరిచర్యలోనికి, దేవుని సంఘములోనికి కొందరు చొరబడుచున్నారని వాక్యము చెబుతుంది. అట్టివారే అబద్ధ బోధకులు, అబద్ధ ప్రవక్తలు అని మనము గ్రహించాలి.**

**లూకా 16:16** యోహాను కాలము వరకు ధర్మశాస్త్రమును ప్రవక్తలును ఉండిరి; అప్పటి నుండి దేవుని రాజ్య సువార్త ప్రకటింపబడుచున్నది; ప్రతివాడును ఆ రాజ్యములో బలవంతముగా జొరబడుచున్నాడు.

**పరలోక రాజ్యము/దేవుని రాజ్యము ఎవరిది?**

**1. బీదలది:-**

**లూకా 6:20** అంతట ఆయన తన శిష్యుల తట్టు పారచూచి ఇట్లనెను బీదలైన మీరు ధన్యులు, దేవుని రాజ్యము మీది.

**2. చిన్న బిడ్డలవంటి వారిది:-**

**మార్కు 10:14** యేసు అది చూచి కోపపడి చిన్న బిడ్డలను నా యొద్దకు రానియ్యుడి, వారి నాటంక పరచవద్దు; దేవుని రాజ్యము ఇలాంటి వారిదే.

**3. మారుమనస్సు పొందిన సుంకరులు, వేశ్యలది:-**

**మత్తయి 21:31** అందుకు వారు మొదటివాడే అనిరి. యేసు సుంకరులును వేశ్యలును మీకంటె ముందుగా దేవుని రాజ్యములో ప్రవేశించుదురని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.

4. **నీతి నిమిత్తము హింసింపబడువారిది:**

**మత్తయి 5:10** నీతి నిమిత్తము హింసింపబడువారు ధన్యులు, పరలోక రాజ్యము వారిది.

**5. అనేక శ్రమలు అనుభవించువారిది :**

**అపో. కార్యములు 14:22** శిష్యుల మనస్సులను దృఢపరచి విశ్వాసమందు నిలుకడగా ఉండవలెననియు, అనేక శ్రమలను అనుభవించి మనము దేవుని రాజ్యములో ప్రవేశింపవలెననియు వారిని హెచ్చరించిరి.

**పరలోక రాజ్యము/దేవుని రాజ్యములో ప్రవేశింపని వారు ఎవరు:-**

**1. మార్కు 10:23 - 25** అప్పుడు యేసు చుట్టు చూచి ఆస్తిగలవారు దేవుని రాజ్యములో ప్రవేశించుట ఎంతో దుర్లభమని తన శిష్యులతో చెప్పెను. **24** ఆయన మాటలకు శిష్యులు విస్మయమొందిరి. అందుకు యేసు తిరిగి వారితో ఇట్లనెను. పిల్లలారా,తమ ఆస్తియందు నమ్మికయుంచువారు దేవుని రాజ్యములో ప్రవేశించుట ఎంతో దుర్లభము; **25** ధనవంతుడు దేవుని రాజ్యములో ప్రవేశించుట కంటె ఒంటె సూది బెజ్జములో దూరుట సులభము.

**2. లూకా 9:62** యేసు నాగటి మీద చెయ్యి పెట్టి వెనుక తట్టు చూచు వాడెవడును దేవుని రాజ్యమునకు పాత్రుడుకాడని వానితో చెప్పెను.

**3. యోహాను 3:5** యేసు ఇట్లనెను ఒకడు నీటిమూలము గాను ఆత్మమూలము గాను జన్మించితేనే గాని దేవుని రాజ్యములో ప్రవేశింపలేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.

**4. 1కొరింథీ 6:9,10** అన్యాయస్థులు దేవుని రాజ్యమునకు వారసులు కానేరరని మీకు తెలియదా? మోసపోకుడి; జారులైనను విగ్రహారాధకులైనను వ్యభిచారులైనను ఆడంగితనము గలవారైనను పురుష సంయోగులైనను
10 దొంగలైనను లోభులైనను త్రాగుబోతులైనను దూషకులైనను దోచుకొనువారైనను దేవుని రాజ్యమునకు వారసులు కానేరరు.

**5. 1కొరింథీ 15:50** సహోదరులారా, నేను చెప్పునది ఏమనగా రక్తమాంసములు దేవుని రాజ్యమును స్వతంత్రించు కొననేరవు; క్షయత అక్షయతను స్వతంత్రించుకొనదు.

**6. గలతీ 5:20,21** విగ్రహారాధన, వ్యభిచారము, ద్వేషములు, కలహము, మత్సరములు, క్రోధములు, కక్షలు,
21 భేదములు, విమతములు, అసూయలు, మత్తతలు, అల్లరితో కూడిన ఆటపాటలు మొదలైనవి. వీటిని గూర్చి నేను మునుపు చెప్పిన ప్రకారము ఇట్టి వాటిని చేయువారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనరని మీతో స్పష్టముగా చెప్పుచున్నాను.

**దేవుని రాజ్యము కొరకు మనమేమి చేయాలి:-**

**1. తర్కించాలి:**

**అపో.కార్యములు 19:8** తరువాత అతడు సమాజమందిరములోనికి వెళ్లి ప్రసంగించుచు, దేవుని రాజ్యమును గూర్చి తర్కించుచు, ఒప్పించుచు, ధైర్యముగా మాటలాడుచు మూడు నెలలు గడిపెను.

**2. ప్రకటించాలి:**

**అపో.కార్యములు 20:25** ఇదిగో దేవుని రాజ్యమును గూర్చి ప్రకటించుచు నేను మీ మధ్యను సంచరించు చుంటిని; మీలో ఎవరును ఇక మీదట నా ముఖము చూడరని నాకిప్పుడు తెలియును.

**3. సాక్ష్యమివ్వాలి:**

**అపో. కార్యములు 28:23:** అతనికి ఒక దినము నియమించి, అతని బసలోనికి అతని యొద్దకు అనేకులు వచ్చిరి. ఉదయము నుండి సాయంకాలమువరకు అతడు దేవుని రాజ్యమును గూర్చి పూర్తిగా సాక్ష్యమిచ్చుచు, మోషే ధర్మ శాస్త్రములో నుండియు ప్రవక్తలలో నుండియు సంగతులెత్తి యేసును గూర్చి వివరముగా బోధించుచు వారిని ఒప్పించుచుండెను.

**దేవుని రాజ్యమును గూర్చిన ప్రవచనము : దానియేలు 2:44** ఈ రాజుల కాలములలో పరలోకమందున్న దేవుడు ఒక రాజ్యము స్థాపించును. దానికెన్నటికిని నాశనము కలుగదు, ఆ రాజ్యము దాని పొందిన వారికి గాక మరెవరికిని చెందదు; అది ముందు చెప్పిన రాజ్యములన్నిటిని పగులగొట్టి నిర్మూలము చేయును గాని అది యుగముల వరకు నిలుచును.

**మనకు ప్రభువు నేర్పిన ప్రార్థన:**

**మత్తయి 6:10** పరలోకమందున్న మా తండ్రీ, నీ నామము పరిశుద్ధ పరచబడునుగాక, నీ రాజ్యము (**పరలోక రాజ్యము)** వచ్చుగాక. నీ చిత్తము పరలోకమందు నేరవేరు చున్నట్లు భూమియందును నెరవేరును గాక.

కాబట్టి మనమంతా కలిసి పరలోక రాజ్యమును భూమి మీదకి తీసుకు రావాలి. ఆయన చిత్తము పరలోక మందు నేరవేరు చున్నట్లు భూమియందును నెరవేరులాగున మనమంతా కలిసి పనిచేయాలి. ఆ పరలోకరాజ్యములో మనమందరము ప్రవేశించాలి.

అలాంటి ధన్యకరమైన జీవితం దేవుడు మనందరికి దయచేయును గాక!!!